క్లుప్తంగా

ఎఫ్‌ఏ-2 పరీక్షలు ప్రారంభం

మొవ్వ: ఈ నెల 6వ తేదీ వరకు నిర్వహించే ఎఫ్‌ఏ-2 పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. మండలంలోని 71 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న 5,656 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ పరీక్షలు రాస్తున్నట్లు ఎంఈవోలు ఎస్.శివశంకరరావు, కే శ్రీలక్ష్మి వివరించారు. ఈ పరీక్షలను ఆయా పాఠశాలల్లో నిర్వహిస్తుండగా సీఆర్‌పీలు తాతా సమర్పణరావు, కే ఆంజనేయులు, పి. కృష్ణార్జునరావు, సీహెచ్‌ఎస్ హిమజ, సీహెచ్ నాగరాజు, సీహెచ్ శ్రీమన్నారాయణలు సహకరిస్తున్నారు.

ముదినేపల్లి రూరల్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్‌ఏ-2 పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఒకటో తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు తెలుగు, లెక్కలు పరీక్షలు ఉదయం, మధ్యాహ్న సమయాల్లో నిర్వహించారు. అదేవిధంగా 6, 7, 8వ తరగతి విద్యార్థులకు తెలుగు, లెక్కలు పరీక్షలు మధ్యాహ్నం నిర్వహించగా 9, 10 తరగతి విద్యార్థులకు పరీక్షలు ఉదయం నిర్వహించారు.

వైభవంగా శాంతి కల్యాణం



ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారి శాంతి కల్యాణం వైభవంగా నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రమైన కృత్తికా నక్షత్రం సందర్భంగా ఈ కల్యాణాన్ని చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్రశర్మ ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను వేదికపై ఉంచి అందంగా అలంకరించి కల్యాణతంతు జరిపారు. పలువురు దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా సహాయ కమిషనర్ నేల సంధ్య, చైర్మన్ శొంఠి నాగరాజు, పాలకవర్గ సభ్యులు పర్యవేక్షణ చేశారు.

ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు ఉంటే చెప్పండి

–గుడివాడ ఆర్డీఓ పద్మావతి



గుడివాడ టౌన్: గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమావేశం మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో జరిగింది. ఓటర్ల జాబితా సవరణ పూర్తవుతున్న నేపథ్యంలో ఓటర్ల చేర్పులు, మార్పులు తదితర అంశాలకు సంబంధించి రాజకీయ పార్టీలకు అభ్యంతరాలు ఉంటే తెలియ చేయాలని ఆర్డీవో పి.పద్మావతి కోరారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఓటర్ల జాబితాలను పరిశీలించే అవకాశం కల్పించిన నేపథ్యంలో పార్టీల నాయకులు అధికారులకు పూర్తిగా సహకరించాలని ఆమె కోరారు. అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా తెలియజేస్తే సవరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.ఆంజనేయులు, వైఎస్సార్ సీపీ, టీడీపీ, సీపీఐ, సీపీఎం, జనసేన, బీజేపీ తదితర ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించండి

మచిలీపట్నంటౌన్: ఇంటర్మీడియెట్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు ఇకపై తమ కళాశాలలోనే కాకుండా రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ కళాశాల నుంచైనా పరీక్ష రుసుం చెల్లించే అవకాశాన్ని ఇంటర్మీడియెట్ బోర్డు కల్పించిందని స్థానిక లేడియాంప్టిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఐనంపూడి ఆనందకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 4వ తేదీలోగా పరీక్ష ఫీజును చెల్లించవచ్చునన్నారు. 2024 మార్చిలో జరిగే ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షకు హాజరయ్యేందుకు అర్హత లభిస్తుందన్నారు. పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

9 మంది జూదరుల అరెస్ట్

బంటుమిల్లి: మండల పరిధి కంచడం, రామవరపుమోడి గ్రామాల్లో మంగళవారం పోలీసులు దాడులు చేసి 9 మంది జూదరులను అరెస్ట్ చేశారు. ఎస్‌ఐ ఎ. ఫైడిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. కంచడం, రామవరపుమోడి గ్రామాల్లో పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేశారు. కంచడం గ్రామంలో ఐదుగురిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ. 1,120 స్వాధీనం చేసుకున్నారు. అలాగే రామవరపుమోడి గ్రామంలో నలుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 410 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

టేకుపల్లి వద్ద కారు బోల్తా

టేకుపల్లి(మోపిదేవి): వెంకటాపురం నుంచి టేకుపల్లి వెళ్లే రహదారిలో మంగళవారం ఉదయం కారు అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ఎదురుగా వస్తున్న గేదెను తప్పించే క్రమంలో కారు బోల్తా పడి ఆగిపోయిందని స్థానికులు చెబుతున్నారు. కారు వివరాలు, అందులో ప్రయాణికుల వివరాలు తెలియాల్సి ఉంది. ఎస్‌ఐ పద్మ ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు.

పేదలకు మెరుగైన వైద్యమే లక్ష్యం



వానపాములలో ఆరోగ్య సురక్ష వైద్య కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే కైలే



కపిలేశ్వరపురం శిబిరంలో పరీక్షలు చేయించుకొంటున్న ఆర్డీఓ విజయకుమార్

- పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్
- వానపాములలో వైద్య శిబిరం సందర్శన
- కొనసాగుతున్న వైద్య శిబిరాలు
- సేవలు పొందుతున్న రోగులు

వానపాముల (పెదపారుపూడి): పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించటానికే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని వానపాముల గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంపు ఏర్పాటు చేసిన నేత్ర వైద్య శిబిరం వద్ద పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్యాంపు ద్వారా ఏడు రకాల వైద్య పరీక్షలు చేసి సుమారు 119 రకాల మందులను ప్రజలకు అందించటం జరుగుతుందన్నారు. నిరుపేదలకు ఉచితంగా పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు, కళ్ల జోళ్లు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, మండల సచివాలయాల కన్వీనర్ జాజుల చిన్నారి. తహసీల్దార్ వి.నాగభూషణం, ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ, సర్పంచ్‌లు పాతూరి రమేష్, పుణుకొల్లు శివరామప్రసాద్, గోళ్ల సోమేశ్వరరావు, స్థానిక పీఏసీఎస్ బ్యాంక్ చైర్ పర్సన్ పల్లా అరవింద్, నాయకులు పడాలి రామారావు, డి.నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోండి –ఆర్డీఓ విజయ్‌కుమార్

పమిడిముక్కల: పేదలకు కార్పొరేట్ వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఉయ్యూరు ఆర్డీఓ ఎస్.విజయ్‌కుమార్ తెలిపారు. కపిలేశ్వరపురం హైస్కూల్‌లో జరుగుతున్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకున్నారు. జనరల్, గైనిక్, ఈఎన్‌టీ, కంటి వెలుగు, రక్త పరీక్షల వార్డులను పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యులకు సూచించారు. వైద్యులు బాలాజీ, మమత, సైరా కటూన్ 500 మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. తొలుత వైద్య శిబిరాన్ని సర్పంచ్ బుల్లా నాగమణి, ఎంపీటీసీలు మరీదు రాజ్యలక్ష్మి, కంచర్ల అంకకుమారి ప్రారంభించారు. ఎంపీడీఓ విక్టర్ పాల్, ఈవోఆర్డీ కొండేటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి విద్యాధర్, హెల్త్ సూపర్‌వైజర్ బి.వెంకటేశ్వరావు వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు.



బొమ్ములూరులో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు, పక్కన ఎంపీపీ, అధికారులు, ప్రజాప్రతినిధులు

289 మందికి వైద్యపరీక్షలు

అవురుపూడి (మొవ్వ): రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని మరింత చేరువ చేసేందుకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపీపీ కొండేటి ఇందిర సూచించారు. మండలంలో తొలిరోజు జగనన్న సురక్షా కార్యక్రమాన్ని అవురుపూడి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ సీహెచ్ సోమరాజు, డాక్టర్ సీహెచ్ రాజేశ్వరి, విధాన పరిషత్ వైద్య నిపుణులు ఎం. విజయశ్రీ, కామినేని హాస్పటల్ ఆర్థోపెడిక్ వై.సాయి ప్రమోద్ తదితరులు బీపీ, షుగర్, రక్త పరీక్షలతో పాటు, కంటి వెలుగు పరీక్షలను 239 మందికి పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందుల కిట్లను పంపిణీ చేశారు. నిడుమోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు అవురుపూడి, పాలంకిపాడు గ్రామాలకు చెందిన రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ శిబిరాన్ని ఎంపీపీ కొండేటి ఇందిర, సర్పంచ్ ఏనుగు ఝాన్సీలక్ష్మి ప్రారంభించగా తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జీ సుధాప్రవీణ్ పంచాయతీ కార్యదర్శి డేగల ఝాన్సీ పర్యవేక్షించారు.



దేవరపల్లిలో వృద్ధురాలికి మందులు అందజేస్తున్న ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి

గుడివాడ రూరల్: పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. మండల పరిధిలోని బొమ్ములూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ఎంపీపీ ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో 7 రకాల వైద్య పరీక్షలు చేసి 118 రకాల మందులను అందజేస్తారన్నారు. మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. మోటూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఈ క్యాంప్‌లో 200 మందికి వివిధ రకాల వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీడీవో వెంకటరమణ, తహసీల్దార్ కె.ఆంజనేయులు, గ్రామ ప్రత్యేకాధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి దయామణి, విఆర్వో సుధారాణి, వైద్యులు, సచివాలయ ఉద్యోగులు, వైద్య,ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనేదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభిమతమని, అందుకు అనుగుణంగా ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారని మండల ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి తెలియజేశారు. మండలంలోని దేవరపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం జరిగింది. స్థానిక జెడ్పీ పాఠశాలలో తోట్లవల్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ సాయి ప్రసన్న ఆధ్వర్యంలో ప్రత్యేక నిపుణుల వైద్యబృందం 289 మంది రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మందులను ఉచితంగా అందజేశారు. వైఎస్సార్ కంటి వెలుగులో భాగంగా 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి రోగులకు మందులు అందజేశారు. సర్పంచ్ మరీదు వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కుసుమకుమారి, ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, పంచాయతీ కార్యదర్శి సుభాష్‌కుమార్ పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్



కుదరవల్లిలో వైద్యశిబిరం ప్రారంభ కార్యక్రమంలో నాయకులు

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం కుదరవల్లి గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ పెయ్యల ఆదాం , జెడ్పీటీసీ కందుల దుర్గాకుమారిలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ విభాగాలకు చెందిన వైద్యులు ఈ శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. మొత్తం 353 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. వీరిలో మహిళలు 194, పురుషులు 128, బాలబాలికలు 31 మంది పాల్గొన్నారన్నారు. తహసీల్దార్ వి.భవన్నారాయణ, ఎంపీడీఓ వీఎస్ నాగేశ్వరరావు, ఏఓ కోటేశ్వరరావు, ఈఓపీఆర్డీ జి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ వసంతుల సత్యవతి, ఎంపీటీసీ గుజ్జుల చైతన్యజ్యోతి, వైఎస్సార్ సీపీ నాయకులు గుజ్జుల లాజరు, వసంతుల కృష్ణ, వైద్యులు డాక్టర్ ఎం జీవన్‌కుమార్, డాక్టర్ ఎం సంఘమిత్ర, డాక్టర్ శివనాగిరెడ్డి, డాక్టర్ పావనిశ్రీ, డాక్టర్ కార్తీక్, డాక్టర్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

పామర్రు: జగనన్న ఆర్యోగ సురక్ష జీవితానికి రక్ష అని ఎంపీపీ అశోక్‌కుమార్ అన్నారు. మండలంలోని పెద్ద మాద్దాలి గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. వైఎస్సార్ సీపీ నాయకలు అధికారులు పాల్గొన్నారు.

చినజీయర్ స్వామి ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే



చినజీయర్ స్వామి నుంచి పుస్తకాలు స్వీకరిస్తున్న కొడాలి నాని

గుడివాడ టౌన్: గుడివాడ శాసన సభ్యులు కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) మంగళవారం హైదరాబాద్‌లోని చినజీయర్ స్వామి ఆశ్రమంలో స్వామి వారిని కలిసి ఆశీస్సులు పొందారు. స్వామి వారు ప్రచురించిన పుస్తకాలను కొడాలి నానీకి బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా కొడాలి నానీ మాట్లాడుతూ చినజీయర్ స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, తమ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉంటూ రాష్ట్ర ప్రజలకు ఉత్తమ పరిపాలన అందించాలని, రాష్ట్ర ప్రజలకు చినజీయర్ స్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.

కార్మిక కోడ్‌ను రద్దు చేయాలి



నిరసన కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు

గుడివాడ టౌన్: ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకపోగా కార్మికుల వ్యతిరేక చట్టాలను తెస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు కార్మికులు పోరాడాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌సీపీ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఆటోనగర్ గేటు వద్ద సీఐటీయూ, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కార్మికుల చట్టాలు సవరించి మెరుగైన చట్టాలు అమలులోకి తెస్తామని మోదీ ప్రభుత్వం వాగ్దానం చేసిందన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వెంటనే కార్మిక కోడ్‌ను రద్దు చేయాలని, రైతు ఉద్యమంలో చనిపోయిన 750 మందికి న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సీఐటీయూ కార్యదర్శి టి.లక్ష్మణరావు, నాయకులు ఆర్.కొండ, మహిళా సంఘం పట్టణ ఉపాధ్యక్షురాలు బి.అరుణ, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- వెంట్రప్రగడలో గడప గడపకు మన ప్రభుత్వం

వెంట్రప్రగడ (పెదపారుపూడి): పార్టీలకు, మతాలకు, కులాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నమని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ శివారు పూలవర్తిగూడెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. వారు పొందిన లబ్ధి వివరాలతో కూడిన బుక్‌లెట్లను అందించారు. అంతర్గత రోడ్లు, చిన్న, చిన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధింత అధికారులను పిలిచి సమస్యలను పరిష్కరించాలని అదేశించారు. గత ప్రభుత్వంలో ఏ పని కావాల్సి వచ్చినా లంచం లేనిదే పని జరిగేది కాదన్నారు. కానీ సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా వలంటీర్లే ఇంటికే వచ్చి పథకాలను అందిస్తున్నారన్నారు. సమస్యలను ఉంటే ఒక్క ఫోన్ చేస్తే చాలు వెంటనే స్పందించి అధికారులను ఇంటి వద్దకే పంపించి సమస్యను పరిష్కరి స్తామన్నారు. ఎంపీపీ గోగం సురేష్,పామర్రు మార్కెట్ యార్డు డైరక్టర్ చీకుర్తి వరప్రసాద్, ఎంపీటీసీలు చదవలవాడ పద్మజ, జాజుల శ్రీనివాసరావు, వేమూరి మోహన్, ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ, తహసీల్దార్ వి.నాగభూషణం, వైఎస్సార్ సీపీ జిల్లా పార్టీ కార్యదర్శి మూల్పూరి హరీష, సర్పంచ్‌లు అప్పికట్ల ఆశాజ్యోతి, పాతూరి రమేష్, గోళ్ళ సోమేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కుమ్మరి రాజేష్, ముల్పూరి చంద్రశేఖర్, చిగురుపాటి శ్రీధర్, దొండపాటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

ఇంటింటికీ వైద్యం.. సీఎం జగన్ లక్ష్యం

- ఎమ్మెల్యే డీఎన్నార్
- వైద్య శిబిరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

కైకలూరు: ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా ప్రతి ఒక్కరికీ సంపూర్ణ వైద్యం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోన్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును కైకలూరు-1 సచివాలయంలో మంగళవారం ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌కు ప్రజల ఆరోగ్యం కోసం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, కంటి వెలుగు, విలేజ్ హెల్త్ క్లినిక్, ఆరోగ్య ఆసరా, సంపూర్ణ బీమా, అంబులెన్స్ సేవలు, ఫ్యామిలీ డాక్టర్, వైద్య కళాశాలల ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టారని ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, ఎంపీటీసీ మూడేడ్ల శశికళ, వార్డు సభ్యులు సమయం శ్రీనివాసరావు, మహ్మద్ గాలిబ్ బాబు, తహసీల్దార్ మురళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి శివన్నారాయణ, వైద్యులు దివ్య రవళి, శివశంకర్, హేమలత, శంకర్, వైద్య సిబ్బంది, వలంటీర్లు, మహిళా పోలీసు కార్యదర్శులు పాల్గొన్నారు.

కలిదిండి మండలంలో..

కలిదిండి మండలం కొచ్చెర్ల గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డీఎన్నార్ ప్రారంభించారు. వైద్యులను సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, సర్పంచ్ ఆలా రాము, జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, వైస్ ఎంపీపీలు కనక దుర్గారాణి, నాగలక్ష్మి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు రవికుమార్, ఎంపీటీసీ నరహశెట్టి విజయలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు తిరుమాని రమేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు దాసరి చార్లెస్, ఉప సర్పంచ్ బుసనబోయిన శ్రీనివాసరావు, తహసీల్దార్ వంశీ, ఇన్‌చార్జి ఎంపీడీవో రాజారావు, వైద్య సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ముదినేపల్లి మండలంలో...

మండలంలోని ఊటుకూరు సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) మంగళవారం ప్రారంభించారు. సర్పంచ్ సుధాబత్తుల వరలక్ష్మి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ రాచూరి రాధా, వైఎస్సార్ సీపీ నాయకులు మోట్రు ఏసుబాబు, కోమటి విష్ణువర్ధన్, శీలం రామకృష్ణ, బత్తిన కిషోర్, రాచూరి కుమార్, తహసీల్దార్ కే శ్రీనివాస్, ఈవోపీఆర్డీ డి.లక్ష్మీనారాయణ, సీడీపీవో ఆనంద్, గురజ, ముదినేపల్లి, దేవపూడి పీహెచ్‌సీల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



ముదినేపల్లి మండలం ఊటుకూరులో ఆరోగ్య కార్డును అందజేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

మండవల్లి మండలంలో...

మండలంలోని భైరవపట్నం పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డీఎన్నార్ ప్రారంభించారు. జెడ్పీటీసీ ముంగర విజయనిర్మల, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బేతపూడి యేసోబురాజు, సర్పంచ్ నీలపాల రాధ నాగేంద్రరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకటరత్నం, ఎంపీటీసీ నాగదాసి కిరీటిరాజు, మాజీ ఎంపీపీ సాకా జసింత, వైఎస్సార్‌సీపీ నాయకులు వల్లూరి ఆదినారాయణ, అల్లాడి పూర్ణచంద్రరావు, బోయిన నాగరాజు, గొంతువులుగా సుభాష్‌చంద్రబోస్, కొమ్మన సత్యనారాయణ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

పమిడిముక్కల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన హాకీ అండర్-14,17 బాలబాలికల విభాగంలో హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. అండర్-14 బాలికల విభాగంలో తలశిల సుప్రియ, ఉయ్యూరు జ్ఞానసిరి, ఉయ్యూరు కీర్తన, బొగ్యం కీర్తన, గుర్విందపల్లి శ్రీలక్ష్మీప్రియ, చిలుకోటి లక్ష్మి, పడమట రిషిత, అండర్-17 బాలికల విభాగంలో కాసాని హేమశ్రీ, మల్ల ప్రిస్కిల్లా, జువ్వనపూడి అరుణ, జొన్న నాగప్రసన్న, ఇందుపల్లి శ్రీవల్లి, అండర్-14 బాలుర విభాగంలో దేవనబోయిన దుర్గారావు, కాసాని ఆకాష్, అన్నపురెడ్డి జోగేంద్ర, వీరేంద్రప్రసాద్, దిరిశం హర్షవర్ధన్, దామెర్ల జితేంద్ర, అండర్-17 బాలుర విభాగంలో బొల్లా శివసతీస్‌బాబు, కాటూరి అభిలాష్, కాటూరి నాగవిజయ్, గుర్రం వీరబాబు, మల్లెల సాయి మనోహర్ ఎంపికైనట్లు హెచ్‌ఎం.వక్కలగడ్డ కేశవనారాయణ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన పీడీ నారాయణను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని పీడీ నారాయణ తెలిపారు.



హాకీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో హెచ్‌ఎం కేశవనారాయణ

పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి కృషి

మండవల్లి: పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి కృష్ణా మిల్క్ యూనియన్ పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పేర్కొన్నారు. లింగాల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాన్ని మంగళవారం చైర్మన్ సందర్శించి పాల ఉత్పత్తిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆంజనేయలు మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులకు ప్రతి 4 మాసాలకు 10 శాతం బోనస్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. క్షీరబంధు, కల్యాణమస్తు, ప్రతిభ వంటి పథకాలతో పాటు పశువులకు ఉచితంగా పశువైద్య శిబిరాలు, జలగమందు అందిస్తున్నామని, సబ్సిడీపై 20 శాతం ప్రొటీన్ కలిగిన పశుదాణా, పశువులకు మేలుజాతి కృత్రిమ గర్భోత్పత్తి సేవలు రూ.50కే చేస్తున్నట్లు పేర్కొన్నారు. గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ, సంఘం అధ్యక్షుడు తోట సత్యనారాయణ, కాగిత వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, సూపర్‌వైజర్ గోరంట్ల గోపిరాజు, వేతన కార్యదర్శి సాయికృష్ణ, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ ఆంజనేయులు

కైకలూరు: కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో రాచపట్నం పాల ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు 60 మందికి 2022 - 23 ఏడాదికి రూ.1,50,590 బోనస్‌ను యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు కేంద్రం వద్ద మంగళవారం అందించారు. పాడి రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. గుడ్లవల్లేరు పాల శీతల కేంద్రం మేనేజర్ శ్రీతోట సత్యనారాయణ, సంఘ అధ్యక్షుడు సత్యనారాయణ, సూపర్‌వైజర్ గోరంట్ల గోపిరాజు, వేతన కార్యదర్శి ప్రసాద్, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

విజయవాడ వెళ్లి పింఛన్ అందజేసిన వలంటీర్లు



విజయవాడలో దివ్యాంగురాలికి పింఛన్ అందిస్తున్న వలంటీర్ చాన్‌బీ



ఆస్పత్రిలో బెడ్‌పై ఉన్న వ్యక్తి వేలిముద్రలు తీసుకుంటున్న వలంటీరు ఆషాబీ



విజయవాడలో వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ యామిని

మండవల్లి: మండలంలోని కానుకొల్లుకు చెరుకూరి నాగరత్నమ్మ పింఛన్ లబ్ధిదారురాలు. ఆమె అనారోగ్యంతో విజయవాడలో కుమార్తె ఇంటి వద్ద ఉంది. దీంతో కానుకొల్లు వలంటీర్ రాయిగిరి యామిని మంగళవారం విజయవాడ వెళ్లి పింఛన్ అందజయేయడంపై నాగరత్నమ్మ కుటుంబం హర్షం వ్యక్తం చేసింది.

ఆస్పత్రిలో పింఛన్ అందించిన వలంటీర్

గుడివాడ టౌన్: పట్టణంలోని 10వ వార్డుకు చెందిన ఎండీ ముస్లిం విజయవాడలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యచికిత్సలు పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో దేవరపేట-1 సచివాలయానికి చెందిన వలంటీరు షేక్ ఆషాబీ మంగళవారం విజయవాడ వెళ్లి పింఛన్ అందజేశారు. ఆస్పత్రిలో వైద్య చికిత్స పొందుతున్న వ్యక్తికి ఈ పింఛన్ ఎంతగానో ఉపయోగపడుతుందని భావించి పింఛన్ అందజేసిన వలంటీర్‌ను స్థానికులు అభినందించారు.

కైకలూరు: కైకలూరుకు చెందిన అద్దేపల్లి పుష్పలత దివ్యాంగుల కోటలో ప్రతి నెల రూ.3000 పింఛను అందుకుంటోంది. ఇటీవల కాలుకు గాయం కావడంతో విజయవాడ ఆస్పత్రిలో చికిత్స తీసుకుని సోదరి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటోంది. విషయం తెలుసుకున్న కైకలూరు-4 సచివాలయ వలంటీరు చాన్‌బీ విజయవాడ వెళ్లి పుష్పలతకు మంగళవారం పింఛను అందించింది. వలంటీరు సేవను కుటుంబ సభ్యులు అభినందించారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



ముదినేపల్లి రూరల్: స్థానిక క్రాంతి మహిళా సమైక్య కార్యాలయంలో నియోజకవర్గంలోని వెలుగు ఏపీఎంలు, సీసీలు గ్రామస్థాయి సిబ్బందితో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఏపీఎంలు మాట్లాడుతూ గ్రామస్థాయిలో సీసీలు, వీవోఏలు డ్వాక్రా సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు సక్రమంగా అందేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆర్థిక సాయంతో వ్యాపారాలు కొనసాగించేలా చూడాలన్నారు. దీనివల్ల మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించే అవకాశం ఉందన్నారు. ఏపీఎం బత్తిన సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నియోజకవర్గంలోని ఏపీఎంలు, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.